నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

గురువారం 26 అక్టోబర్ 2023
THURSDAY , OCTOBER 26, 2023
JAGTIAL
పేజీలు : 12
PAGES



వెల్గటూర్: మండల కేంద్రంలోని ఓ హోటల్‌లో చాయ్ తయారు చేస్తున్న ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

# కమలంలో కల్లోలం

మొదటి నుంచి పనిచేసిన వారికి మొండిచేయి



- పారాచూట్ నాయకులకు టికెట్లు
- పార్టీ సిద్ధాంతాలకు తిలోదకాలు
- బీజేపీ శ్రేణుల్లో అయోమయం
- బండి, ఈటల ఉన్న జిల్లాలోనే న్యాయం జరగడం లేదని చర్చ
- ఒంటెత్తు పోకడలతో నిర్ణయాలు తీసుకుంటున్నారనే విమర్శలు
- కొనసాగుతున్న రాజీనామాల పర్వం
- అంతర్మథనంలో క్షేత్రస్థాయి నాయకత్వం .. 2లో

కమలం పార్టీలో కల్లోలం రేగుతున్నది. తాజాగా శాసనసభ అభ్యర్థుల టికెట్ల కేటాయింపుపై ఆందోళన వ్యక్తమవుతున్నది. మొదటి నుంచి పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న వారిని కాదని.. కొత్తగా ఊడిపడిన పారాచూట్ నాయకులకు టికెట్లు ఇవ్వడం పార్టీ శ్రేణులను కంగుతినిపించింది. కష్టపడిన వారికే టికెట్లంటూ ఇన్నాళ్లు చెప్పిన నాయకత్వం, ఇప్పుడు సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరుపై క్యాడర్‌లో ఆగ్రహం కనిపిస్తున్నది. స్వయంగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, అలాగే ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ రాజేందర్ ఉన్న జిల్లాలోనే ఈ పరిస్థితి ఉంటే.. కష్టపడినోళ్లకు న్యాయం ఎప్పుడు జరుగుతుందన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో పార్టీ కోసం పనిచేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదన్న భావనతో ఇప్పటికే రాజీనామాల పర్వం మొదలు కాగా, క్షేత్రస్థాయి నాయకుల్లో అంతర్మథనం మొదలైంది. భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించుకోవడానికి మెజార్టీ నియోజకవర్గాల్లో శ్రేణులు సమాయత్తం అవుతున్నట్లుగా పార్టీలోనే చర్చ జరుగుతుండగా, ఇంకా టికెట్లు కేటాయించని నియోజకవర్గాల్లో ఏం జరుగుతుందో అన్న ఆందోళన వ్యక్తమవుతున్నది.

**- కరీంనగర్, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

# ఆపద మొక్కులోళ్లను నమ్మద్దు

- మోసపోతే గోస పడుతం • కాంగ్రెస్‌వి అన్నీ పగటి కలలే
- వాళ్లు అధికారంలోకి వచ్చేది లేదు.. సచ్చేది లేదు
- వచ్చే ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టేందుకు ప్రజలు రెడీగా ఉన్నరు
- బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి • మంత్రి కొప్పుల ఈశ్వర్
- వెల్గటూర్‌లో ఇంటింటా విస్తృత ప్రచారం .. 8లో

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు పోయినట్లే



వేములవాడ: పట్టణంలో ఓట్లు అభ్యర్థిస్తున్న బి వినోద్ కుమార్, అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు

- కర్ణాటకలో రైతులు విద్యుత్ కోసం కొట్లాడుతున్నరు
- 24గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్‌ఎస్‌కే ఓటు వేద్దాం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బి వినోద్‌కుమార్
- వేములవాడ పట్టణంలో ఇంటింటా ప్రచారం

.. 8లో

# కారు.. ప్రచార జోరు

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని 32వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న జగిత్యాల బీఆర్‌ఎస్ అభ్యర్థి, డాక్టర్ ఎం సంజయ్ కుమార్



..మధ్యపేజీలో

- దూసుకెళ్తున్న బీఆర్‌ఎస్.. జనంతో మమేకం
- కలియదిరుగుతున్న అభ్యర్థులు.. రోడ్‌షోలు, ర్యాలీలు
- పల్లె, పట్టణాల్లో పెరుగుతున్న మద్దతు.. బీఆర్‌ఎస్ వెంటే ఉంటామంటూ తీర్మానాలు
- వెల్గటూర్‌లో మంత్రి కొప్పుల ఈశ్వర్ విస్తృత ప్రచారం
- జగిత్యాల 32వార్డులో ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించిన ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్‌కుమార్
- కోరుట్లలో సంజయ్ కల్వకుంట్ల ఆధ్వర్యంలో భారీ చేరికలు

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కారు జోరు పెంచింది. సభలు, సమావేశాలు, రోడ్‌షోలతో దూసుకుపోతున్నది. ఇప్పటికే ఓటర్లకు దగ్గరైన గులాబీ సేన, మరింత స్పీడ్‌తో జనంలోకి వెళ్తున్నది. బుధవారం వెల్గటూర్ మండల కేంద్రంలో ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ కలియదిరిగారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించగా, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఇక జగిత్యాల జిల్లా కేంద్రంలోని 32వ వార్డులో అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ విస్తృత ప్రచారం చేశారు. జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకులను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అటు కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల దూకుడు పెంచారు. కోరుట్లలో 150 మంది యువకులకు కండువా కప్పారు. **- జగిత్యాల, అక్టోబర్ 25 (నమస్తే తెలంగాణ)**



కోరుట్ల: బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులతో కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

.. 8లో

# మీ కష్టాల్లో తోడుంటా

.. 2లో

మరోసారి అవకాశం ఇవ్వండి.. మరింత అభివృద్ధి చేస్తా

- అండర్ గ్రౌండ్ డ్రైనేజీని నిర్మించి మురుగు బాధ లేకుండా చేస్తా
- ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్
- జిల్లా కేంద్రంలో 32వ వార్డులో ఇంటింటా ప్రచారం

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం
- అనేక పథకాలతో పేదలకు భరోసా దొరుకుతుంది
- కోరుట్ల అభ్యర్థి, డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- కోరుట్లలో 150 మంది యువకులకు పార్టీలోకి ఆహ్వానం